# రుతుపవన వ్యవసాయం.. కృషీవలులకు జీవనాధారం

## భారతదేశం - వ్యవసాయం

- వ్యవసాయాన్ని ఆంగ్లంలో అగ్రికల్చర్ అంటారు.
- అగ్రికల్చర్ అనే పదం లాటిన్ భాషకు చెందింది. లాటిన్ భాషలో అగ్రి అంటే భూమి, కల్చర్ అంటే సాగు అని అర్థం.
- దేశంలో సుమారుగా 58 శాతం మంది వ్యవసాయ రంగంపై ఆధారపడుతున్నారు. ప్రస్తుతం భారతదేశ జీడీపీలో వ్యవసాయ రంగం వాటా సుమారుగా 18.8 శాతం (2019-20)
- 2020-21లో వ్యవసాయ రంగం జీవీఏ 18.8 శాతం వ్యవసాయ వృద్ధి రేటు 3.6 శాతంగా ఉంది.
- 1950-51లో దేశ జీడీపీలో వ్యవసాయ రంగం వాటా 53.1 శాతంగా ఉండేది.
- దేశ శ్రామిక శక్తిలో 54.6 శాతం మంది ప్రజలు ఈ రంగంపై ఆధారపడి పని చేస్తున్నారు.
- వ్యవసాయం ఆహారం, పశుగ్రాసాన్ని అందించడమే కాకుండా అనుబంధ రంగాలపై ఆధారపడింది.
- ప్రభుత్వం వ్యవసాయదారుల ఆదాయాన్ని రెట్టింపు చేయడం ప్రధాన ఉద్దేశంగా పెట్టుకుంది.
- ప్రపంచంలోనే అతిపెద్ద ఆహార నిర్వహణ పథకాన్ని ఇండియా నిర్వహిస్తుంది
- ప్రస్తుతం మన దేశంలో స్థూల సాగు నేల 191.76 మీ. హెక్టార్ల భూమిని వ్యవసాయానికి ఉపయోగిస్తున్నారు. ఇందులో నికర సాగు నేల 151 మిలియన్ హెక్టార్లుగా ఉంది.
- దేశ భూభాగంలో సాగు నీటి వసతి గల నేల 49.84 శాతం ఉంది. ప్రపంచంలోన భారతదేశం అత్యధిక పంట విస్తీర్ణతను కలిగి ఉంది. భారతదేశం పంట తీవ్రత -1.42.
- దేశంలోని రాష్ట్రాల్లో అతి తక్కువ శాతం పంటలు పండే భూమి అరుణాచల్‌ప్రదేశ్‌లో ఉంది. అత్యధిక పంటలు పండే భూమి శాతం పంజాబ్, హర్యానాలో ఉంది.



### వ్యవసాయం - రకాలు

- భారతదేశంలో వ్యవసాయం ప్రధానంగా కింది పద్ధతుల్లో చేపడుతున్నారు.
  1. జీవనాధార వ్యవసాయం
  2. తోట వ్యవసాయం
  3. పోడు వ్యవసాయం
  4. విస్తృత వ్యవసాయం
  5. సాంద్ర వ్యవసాయం
  6. మిశ్రమ వ్యవసాయం
  7. పంటమార్పిడి వ్యవసాయం
  8. టెర్రస్ వ్యవసాయం

### జీవనాధార వ్యవసాయం

- ఆహార అవసరాల కోసం చేసే వ్యవసాయం జీవనాధార వ్యవసాయం. ఈ వ్యవసాయం వల్ల ప్రచ్ఛన్న నిరుద్యోగం ఉండదు.
- రైతు తన అవసరాల కోసం కుటుంబమంతా పూర్తిగా వ్యవసాయం పైనే ఆధారపడి చేసే వ్యవసాయాన్ని జీవనాధార వ్యవసాయం అంటారు. దీన్నే రుతుపవన వ్యవసాయం అని కూడా పిలుస్తారు.
- ఈ రకమైన వ్యవసాయం ప్రధానంగా ఇండియా, చైనా, వియత్నాం, బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లోని రుతుపవన భూములకు పరిమితమై ఉంది.

### తోట వ్యవసాయం

- సాంకేతిక పరిజ్ఞానంతో ఎక్కువ పెట్టుబడి చేసే వ్యవసాయం. ఈ వ్యవసాయం ద్వారా ప్రధాన పంటలు ఎక్కువ పండిస్తారు.
- ఈ వ్యవసాయంలో ఎక్కువ పెట్టుబడి సాంకేతిక పరిజ్ఞానం కావాల్సి వస్తుంది. భూకమతాల పరిమాణం అధికంగా ఉండి నగదు పంటలను పండిస్తారు. గోధుమలు, తేయాకు, రబ్బరు, కాఫీ, పండ్లు వంటివి పండిస్తారు.

### విస్తాపన /పోడు వ్యవసాయం

- చెట్లను నరికి, కాల్చి ఆ ప్రాంతంలో సాగు చేస్తే ఆ వ్యవసాయాన్ని విస్తాపన/ పోడు వ్యవసాయం అంటారు.
- వ్యవసాయ చరిత్రలో పోడు వ్యవసాయ పద్ధతులు అతి పురాతనమైన పద్ధతులు
- ఈ పద్ధతిలో అడవులను నరికి మొక్కజొన్న హరిత దుంపలు వంటి పంటలను పండిస్తారు. కొన్ని సంవత్సరాల తరువాత ఈ భూమిని వదిలి వేరే ప్రదేశాల్లో అడవులను నరికి మళ్లీ వ్యవసాయం చేస్తారు.
- ఇది అనాగరిక వ్యవసాయ పద్ధతి. దీన్ని వివిధ రాష్ట్రాల్లో వివిధ పేర్లతో పిలుస్తారు.

### విస్తృత వ్యవసాయం

- పెద్దపెద్ద భూకమతాల్లో వ్యవసాయాన్ని సాగు చేయడాన్ని విస్తృత వ్యవసాయం అంటారు. ఈ వ్యవసాయంలో సాంకేతిక పద్ధతులను, పనిముట్లను ఉపయోగించి, ఎక్కువ ఉత్పత్తిని సాధిస్తారు. ఈ వ్యవసాయంలో శ్రామికులను తక్కువగా ఉపయోగిస్తారు.

**ఆర్.ఆర్.బి, గ్రూప్స్ ప్రత్యేకం**
**జాగ్రఫీ**

### సాంద్ర వ్యవసాయం

- చిన్న చిన్న భూకమతాల్లో వ్యవసాయం చేయడాన్ని సాంద్ర వ్యవసాయం అంటారు. ఇలాంటి వ్యవసాయంలో అధిక శ్రామికులు పాల్గొంటారు. కాబట్టి తక్కువ ఉత్పత్తిని పొందుతారు.

### మిశ్రమ వ్యవసాయం

- వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ, చేపల పరిశ్రమ, పట్టు పురుగుల పెంపకం, తేనెటీగల పెంపకాన్ని చేపడితే ఇలాంటి వ్యవసాయాన్ని మిశ్రమ వ్యవసాయం అని అంటారు. ఇది చాలా లాభదాయకమైన వ్యవసాయం.

### పంటమార్పిడి వ్యవసాయం

- పంటలను క్షేత్రాల్లో ఒకదాని తరువాత ఒకటి అంటే గోధుమ, బార్లీ దీని తరువాత పప్పుధాన్యాలు పండిస్తారు. ఇలా చేయడం వల్ల నేలలో నత్రజని శాతం పెరుగుతుంది. నేలలో సారవంతం పెరుగుతుంది.

### టెర్రస్ వ్యవసాయం

- పర్వత స్థానువుల మీద, ఫంక్తుల మీద చేసే వ్యవసాయం. ఈ వ్యవసాయం దక్షిణ భారత దేశంలోని కొండ ప్రాంతాల్లో అసోం ప్రాంతంలో ఉంది. తేయాకు, కాఫీ తోటలు పెంచుతారు.
- కమతాల సంఖ్య అత్యధికంగా ఉన్న రాష్ట్రాలు వరుసగా
  1. ఉత్తరప్రదేశ్ 2. బీహార్
  3. మహారాష్ట్ర 4. మధ్యప్రదశ్

### దేశ సగటు కమత విస్తీర్ణం (హెక్టార్లలో)

| | |
|---|---|
| 1. ఉపాంత రైతులు - | 0.38 |
| 2. చిన్న రైతులు - | 1.40 |
| 3. చిన్న మధ్య తరగతి రైతులు - | 2.69 |
| 4. మధ్యతరగతి రైతులు - | 5.72 |
| 5. పెద్ద రైతులు - | 17.07 |

- భారతదేశంలోని రైతుల సంఖ్య - 13.78 కోట్లు
- వీరి కింద ఉండే భూమి - 39.327 కోట్లు
- రైతుల్లో 80 శాతం పైగా చిన్న సన్నకారు రైతులు ఉన్నారు.
- రైతుల్లో 69.3 శాతం చదువుకున్న వారు ఉన్నారు
- ఉపాంత చిన్న రైతుల్లో 30 శాతం వరకు నిరక్షరాస్యులు ఉన్నారు
- అందువల్ల ఈ రైతులను సాంకేతికత రిస్క్ ఉపశమన చర్యలు తీసుకోవడంలో వారికి శిక్షణ ఇవ్వాల్సి ఉంది
- వ్యవసాయరంగంలో పెట్టే వివిధ రకాల అంశాలను పరిశీలించినప్పుడు
- విత్తనాలు 9.4 శాతం మాత్రమే సర్టిఫైడ్ విత్తనాలను ఉపయోగిస్తున్నారు
- 27 శాతం నోటిఫైడ్ రకాల విత్తనాలను ఉపయోగిస్తున్నారు
- 9.8 శాతం మాత్రమే హైబ్రిడ్ విత్తనాలను ఉపయోగిస్తున్నారు
- సన్నకారు, చిన్నకారు రైతులు 80 శాతం వ్యవసాయ కమతాలను కలిగి ఉండి స్వాభావిక సిద్ధ ఎరువులను ఉపయోగించడం వల్ల మృత్తిక సారవంతం పెరుగుతూ ఉంది
- మొత్తం పనిచేసే మహిళల్లో 55 శాతం వ్యవసాయ రంగంలోనే పనిచేస్తున్నారు

### దేశంలో పంటల మార్పు ధోరణి

- అమెరికా జియోలాజికల్ సర్వే - 2017 ప్రకారం ప్రపంచంలో అత్యధికంగా పంటలు పండే భూమి విషయంలో మొదటిస్థానంలో ఇండియా ఉంది. ఇది 179.8 మిలియన్ హెక్టార్లు. ప్రపంచంలో పంటలు పండే భూమిలో ఇది 9.6 శాతం
- భారతదేశంలో పంటల ధోరణిని వివిధరకాలైన అంశాలు ప్రభావితం చేస్తాయి. వ్యవసాయ శీతోష్ణ పరిస్థితులు, కమతాలు, ధరలు, ఆదాయం, ప్రభుత్వ విధానాలు
- భిన్న రకాలైన ధోరణులు రైతుని రిస్క్ నుంచి ఉపశమనం చెందించడానికి సహాయపడుతుంది. అవి పంటలను వచ్చే ధరల్లో ఒడిదుడుకులను, ఉత్పత్తిని పంటనష్టాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.
- భారతదేశం భిన్నరకాలైన పంట ధోరణుల సామర్థ్యాన్ని కలిగి ఉంది. కాబట్టి సుస్థిర వ్యవసాయాన్ని, ఆర్థిక లాభదాయక క్రియగా దీన్ని తయారు చేసుకోవచ్చు.
- భారతదేశంలో ప్రధానమైన రాష్ట్రాల్లో పంటల ధోరణిని తెలుసుకోవడానికి పంటల మార్పు సూచికను ఉపయోగిస్తారు. ఈ సూచిక విలువ 0 నుంచి 1 మధ్య ఉండి ఎక్కువ విలువ ఉంటే ఎక్కువ పంటల మార్పిడి జరుగుతుందని తెలియజేస్తుంది.

**2014-15లో అత్యధిక పంటల మార్పు ధోరణిని కలిగిన రాష్ట్రాలు**

| | |
|---|---|
| 1. కర్ణాటక - | 0.938 |
| 2. మహారాష్ట్ర - | 0.903 |
| 3. గుజరాత్ - | 0.900 |

**అతి తక్కువ పంటల మార్పిడి ధోరణి కలిగిన రాష్ట్రాలు**

| | |
|---|---|
| 1. ఒడిశా - | 0.340 |
| 2. ఛత్తీస్‌గఢ్ - | 0.491 |
| 3. జార్ఖండ్ - | 0.578 |

- దేశ పంట మార్పుల ధోరణి సూచి : 0.491
- ఆంధ్రప్రదేశ్ పంట మార్పుల ధోరణి సూచి : 0.864
- పంటల మార్పు అనేది మృత్తిక సారవంతాన్ని, ఉత్పాదకతను, వ్యవసాయాన్ని లాభదాయకం చేయడానికి ఉపయోగపడుతుంది.
- పంట మార్పు సూచిక, పంట ఉత్పత్తి మధ్య మార్పులను పరిశీలిస్తే వీటి మధ్య సంబంధం అనులోమానుపాతంలో ఉంటుంది
- సుస్థిర వ్యవసాయానికి పంట మార్పిడి అనేది ఒక ప్రధాన ఉపకరణంగా ఉంది. కొన్ని ప్రాంతాలను ఆహార ధాన్యాల పంటల నుంచి అధిక విలువ కలిగిన పంటలవైపు మళ్లించి రైతులకు అధిక ఆదాయం కల్పించాలి.
- మిగతా ప్రాంతాలను నీటి వినియోగ సామర్థ్యాన్ని, నేలల సుస్థిరతకు ఉపయోగించాలి. ఇప్పుడు చెరకు, వరి, గోధుమ పండించే ప్రాంతాల్లో మంచి నీటి భూగర్భ జలాల వనరులు త్వరిత గతిని క్షీణిస్తున్నాయి.
- పై అంశాలను దృష్టిలో పెట్టుకొని పంట మార్పిడి ప్రోగ్రామ్‌ను నిజమైన హరిత విప్లవ రాష్ట్రాల్లో పంజాబ్, హర్యానా, పశ్చిమ ఉత్తర ప్రదేశ్ ఉన్నాయి. 2013-14 నుంచి రాష్ట్రీయ వికాస్ కృషి యోజన కింద ఆహార ధాన్యాల పంటల ప్రాంతాలను తక్కువ నీరు వినియోగించుకొనే పంటలు అయిన నూనె గింజలు, పప్పు ధాన్యాలు, పత్తి వైపు మళ్లించాలి.
- పొగాకు పండించే రాష్ట్రాల్లో దానికి బదులుగా వేరే పంటలను పండించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.
- 2015-16 నుంచి దీన్ని ప్రారంభించారు. ఈ ప్రోగ్రాంకు 2021-22లో కేంద్ర ప్రభుత్వం రూ. 120 కోట్లు కేటాయించింది.

జీబీకే పబ్లికేషన్స్ సౌజన్యంతో..

## విద్య, ఉద్యోగ సమాచారం

### సీఎస్‌యూలో...

**న్యూఢిల్లీలోని సెంట్రల్ సంస్కృత విశ్వవిద్యాలయంలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 9
- **పోస్టులు:** అకడమిక్ కన్సల్టెంట్, లీగల్ ఆఫీసర్, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్, సిస్టమ్ అనలిస్ట్, అకౌంట్స్ ఆఫీసర్ తదితరాలు
- **అర్హతలు:** పోస్టును బట్టి సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ, ఎల్ఎల్‌బీ, బీఈ/బీటెక్, ఎంఈ/ఎంటెక్, ఎంకాం ఉత్తీర్ణతతో పాటు అనుభవం ఉండాలి.
- **ఎంపిక:** టెస్ట్/ఇంటర్వ్యూ ఆధారంగా
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మే 5
- **వెబ్‌సైట్:** www.sanskrit.nic.in

### ఐఐఎఫ్ఎంలో...

**భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ మేనేజ్‌మెంట్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది.**

- **పోస్టులు:** ప్రాజెక్టు సైంటిస్టు
- **అర్హత:** పోస్టును బట్టి సంబంధిత విభాగంలో పీహెచ్‌డీలో ఉత్తీర్ణతతో పాటు అనుభవం ఉండాలి.
- **ఎంపిక:** ఇంటర్వ్యూ ఆధారంగా
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 25
- **వెబ్‌సైట్:** www.iifm.ac.in

### ఐసీజీఈబీలో..

**ఢిల్లీలోని ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ జెనెటిక్ ఇంజినీరింగ్ అండ్ బయోటెక్నాలజీలో కింది ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది.**

- **పోస్టులు:** రీసెర్చ్ అసోసియేట్, ప్రాజెక్ట్ రీసెర్చ్ సైంటిస్ట్, సీనియర్ రీసెర్చ్ ఫెలో
- **అర్హతలు:** పోస్టును బట్టి సంబంధిత విభాగంలో పీహెచ్‌డీ, పీజీ ఉత్తీర్ణత ఉండాలి
- **ఎంపిక:** ఇంటర్వ్యూ ఆధారంగా
- **దరఖాస్తు:** ఈ మెయిల్
- **చివరితేదీ:** మే 15
- **వెబ్‌సైట్:** amit.icmrcar@gmail.com

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

- ఆర్.ఆర్.బి : ఫిజిక్స్, జాగ్రఫీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# ఖేలో ఇండియా పారా గేమ్స్ ఎక్కడ నిర్వహించారు?

**పోటీ పరీక్షల ప్రత్యేకం**
**కరెంట్ అఫైర్స్**

1. బ్యాంక్ ఆఫ్ బరోడా మహిళా ఎన్ఆర్ఐల కోసం ఒక ప్రత్యేక పొదుపు ఖాతాను ప్రారంభించింది. అటువంటి ఉత్పత్తిని అందించే మొదటి భారతీయ ప్రభుత్వ రంగ బ్యాంకుగా అవతరించింది. ఈ ప్రత్యేక పొదుపు ఖాతా పేరు?
   1) BoB Women Global Account
   2) BoB NRI Savings Elite and NRO Saving Account
   3) BoB global women NRE and NRO Savings Account
   4) BoB Women's Power Account
2. సెక్యూరిటీ బెల్ట్-2025 నావికా విన్యాసాల్లో ఏ దేశాలు పాల్గొంటున్నాయి?
   1) రష్యా, చైనా, ఇండియా
   2) రష్యా, చైనా, ఇరాన్
   3) రష్యా, ఇరాన్, పాకిస్థాన్
   4) చైనా, ఇరాన్, సౌదీ అరేబియా
3. ఐసీఎంఆర్ ప్రారంభించిన మెడికల్ ఇన్నోవేషన్స్ పేటెంట్ మిత్ర చొరవ గురించి కింది వాక్యాల్లో సరైనది/వి?
   ఎ. దేశంలో బయో మెడికల్ ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి ప్రధానమంత్రి మోదీ ఈ చొరవను ప్రారంభించారు
   బి. ఇది పేటెంట్ దాఖలు, పరిశ్రమకు వైద్య ఆవిష్కరణల సాంకేతిక బదిలీకి సమగ్ర మద్దతును అందిస్తుంది
   సి. ఈ కార్యక్రమాన్ని ఎటువంటి బాహ్య భాగస్వామ్యాలు లేదా మార్గదర్శకత్వం లేకుండా ఐసీఎంఆర్ అభివృద్ధి చేసింది
   1) ఎ 2) బి, డి
   3) ఎ, బి 4) ఎ, బి, డి
4. గిఫ్ట్ సిటీ ఐఎఫ్ఎస్‌సీ వద్ద అంతర్జాతీయ బ్యాంకింగ్ యూనిట్ ద్వారా విమాన ఫైనాన్సింగ్ లావాదేవీలను అమలు చేసిన మొదటి భారతీయ బ్యాంకు ఏది?
   1) ఎస్బీఐ
   2) హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్
   3) ఐసీఐసీఐ బ్యాంక్
   4) యాక్సిస్ బ్యాంక్
5. ఢిల్లీ ప్రభుత్వం ఆమోదించిన మహిళలకు నెలకు రూ.2,500 నగదు పథకం పేరు ఏమిటి?
   1) మహిళా సమృద్ధి యోజన
   2) మహిళా వికాస్ యోజన
   3) నారీ సమ్మాన్ యోజన
   4) ఢిల్లీ ఉమెన్స్ వెల్ఫేర్ స్కీం
6. 2025, మార్చి 10 నుంచి 23 వరకు కిర్గిజిస్థాన్‌లో భారత్-కిర్గిజిస్థాన్ జాయింట్ స్పెషల్ ఫోర్సెస్ ఎక్సర్‌సైజ్ కంజర్ ఎన్నో ఎడిషన్ జరిగింది?
   1) 11 2) 12 3) 13 4) 14




7. 2025, మార్చిలో క్రెడిట్ లైఫ్ ఇన్సూరెన్స్ సొల్యూషన్‌లను అందించడానికి ఏ జీవిత బీమా కంపెనీ జీఐసీ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది?
   1) LIC of India
   2) HDFC Life Insurance
   3) ICICI Prudential Life Insurance
   4) Canara HSBC Life Insurance
8. 2025, మార్చిలో ఏ దేశ అత్యున్నత పౌర పురస్కారంతో సత్కరించిన మొదటి భారతీయుడిగా మోదీ నిలిచారు?
   1) మారిషస్ 2) మలేషియా
   3) ఇండోనేషియా 4) శ్రీలంక
9. కామన్వెల్త్ గేమ్స్ ఫెడరేషన్ పేరును ఎలా మార్చారు?
   1) కామన్వెల్త్ అథ్లెటిక్స్
   2) కామన్వెల్త్ ఫెడరేషన్
   3) కామన్వెల్త్ చాంపియన్‌షిప్
   4) కామన్వెల్త్ స్పోర్ట్స్
10. యమునా వరద మైదానాల్లో ఎన్‌హెచ్-24 వెంబడి అమృత బయోడైవర్సిటీ పార్కును ఎవరు ప్రారంభించారు?
    1) మోదీ
    2) అరవింద్ కేజ్రీవాల్
    3) వినయ్‌కుమార్ సక్సేనా
    4) ద్రౌపది ముర్ము
11. నేషనల్ హైవేస్ లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్, ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా అత్యాధునిక మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కును ఎక్కడ అభివృద్ధి చేయనున్నాయి?
    1) కాన్పూర్ 2) వారణాసి
    3) గోరక్‌పూర్ 4) నోయిడా
12. ఐఐఎఫ్ఏ 25వ ఎడిషన్‌లో ఉత్తమ చిత్రం అవార్డును గెలుచుకున్న చిత్రం?
    1) సైతాన్ 2) లాపతా లేడీస్
    3) కిల్ 4) మడ్‌గాన్ ఎక్స్‌ప్రెస్
13. 'వెట్‌ల్యాండ్ వైస్ యూజ్' కోసం రామ్‌సర్ అవార్డును గెలుచుకున్న మొదటి భారతీయురాలు ఎవరు?
    1) జయశ్రీ వెంకటేషన్
    2) కిన్‌క్రి దేవి
    3) రాజేంద్ర కుమార్
    4) సునీత నరైన్

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1.3 | 2. 2 | 3. 2 | 4. 4 |
| 5.1 | 6. 2 | 7. 4 | 8. 1 |
| 9.4 | 10.3 | 11.2 | 12. 2 |
| 13.1 | | | |

1. ఏ ప్రాంతంలో ప్రధానంగా కనిపించే కుకీ తెగ వార్తల్లో నిలిచింది?
   1) North Estern India
   2) South India
   3) Western Ghats
   4) Ladakh
2. ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ ఎల్‌సీఏఎఫ్ఎంకే1 ప్రోటోటైప్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ నుంచి స్వదేశీ అస్త్రా బియాండ్ విజువల్ రేంజ్ ఎయిర్ టు ఎయిర్ క్షిపణి పరీక్ష ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ పరీక్ష ఏ తీరంలో జరిగింది?
   1) చాందీపూర్ (ఒడిశా)
   2) రాజ్‌కోట్ (గుజరాత్)
   3) విశాఖపట్నం (ఏపీ)
   4) చెన్నై (తమిళనాడు)
3. దేశంలో నిత్యావసర పప్పుల ధరలను నియంత్రించేందుకు భారత ప్రభుత్వం ఉరద్ పప్పుల ఉచిత దిగుమతిని ఎప్పటి వరకు పొడిగించింది?
   1) 2026, మార్చి 31
   2) 2026, మార్చి 27
   3) 2026, మార్చి 30
   4) 2026, మార్చి 26
4. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని ఏటా ఏ రోజున జరుపుకొంటారు?
   1) మార్చి 13 2) మార్చి 15
   3) మార్చి 12 4) మార్చి 10
5. ఫిబ్రవరి నెలకు ఐసీసీ మహిళ, పురుషుల ప్లేయర్ ఆఫ్ ది మంత్‌గా ఎవరు నిలిచారు?
   1) అలీసా హీలి, విరాట్ కోహ్లీ
   2) అలన కింగ్, శుభ్‌మన్ గిల్
   3) మెగ్ లానింగ్, బాబర్ ఆజమ్
   4) బెత్ మూని, రోహిత్ శర్మ
6. నౌకాదళ వ్యాయామం బొంగోసాగర 2025 ఇటీవల భారత్, ఏ దేశం మధ్య నిర్వహించారు?
   1) శ్రీలంక 2) బంగ్లాదేశ్
   3) ఇండోనేషియా 4) యూఎస్ఏ
7. ఇటీవల వైద్య ఉత్పత్తుల నియంత్రణ రంగంలో సహకారం కోసం భారత్ ఏ దేశంతో అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది?
   1) అమెరికా 2) టర్కీ
   3) జార్జియా 4) ఇరాన్
8. బయోటెక్నాలజీ విభాగం, ఏ రాష్ట్ర ప్రభుత్వం బయో ఈ3 (ఆర్థిక శాస్త్రం, పర్యావరణం, ఉపాధి కోసం బయోటెక్నాలజీ) విధానం కింద ఒక మైలురాయి అవగాహన ఒప్పందంపై సంతకం చేసిన రాష్ట్రం?
   1) ఉత్తరప్రదేశ్ 2) అసోం
   3) మణిపూర్ 4) తమిళనాడు
9. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న అందం, వ్యక్తిగత సంరక్షణ పరిశ్రమలో ఆవిష్కరణ, వ్యవస్థాపకతను పెంపొందించడానికి పరిశ్రమ అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం (డీపీఐఐటీ), ది ఎస్టీ లాడర్ కంపెనీస్ ఇంక్ అవగాహన ఒప్పందంపై సంతకం చేశాయి. డీపీఐఐటీని ఏ సంవత్సరంలో స్థాపించారు?
   1) 1992 2) 1995
   3) 1997 4) 1998
10. 2025, మార్చిలో భారత ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్‌లోని తన మొత్తం ఎంత శాతం వాటాను పూర్తిగా యాజమాన్యంలోని అనుబంధ సంస్థ ఎయిర్‌టెల్ లిమిటెడ్‌కు బదిలీ చేసింది?
    1) 59.94 శాతం 2) 69.94 శాతం
    3) 65.94 శాతం 4) 79.94 శాతం

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 1 | 2. 1 | 3. 1 | 4. 1 |
| 5. 2 | 6. 2 | 7. 1 | 8. 2 |
| 9. 2 | 10. 2 | | |

1. 2024 వరల్డ్ ఎయిర్ క్వాలిటీ రిపోర్ట్ ప్రకారం వాయు కాలుష్యంలో భారతదేశ ర్యాంక్ ఎంత?
   1) 1 2) 2 3) 3 4) 5
2. ప్రతిబింబ్ మాడ్యూల్ భౌగోళిక సమాచార వ్యవస్థ ఆధారిత సాఫ్ట్‌వేర్‌ను ఏ మంత్రిత్వ శాఖ ప్రారంభించింది?
   1) ఎలక్ట్రానిక్, ఐటీ శాఖ
   2) రక్షణ శాఖ
   3) హోం శాఖ 4) సమాచార శాఖ
3. ఇటీవల వార్తల్లో నిలిచిన ఫ్యూగో అగ్నిపర్వతం ఏ దేశంలో ఉంది?
   1) ఇథియోపియా 2) ఇండోనేషియా
   3) ఉక్రెయిన్ 4) గ్వాటెమాల
4. సిప్రి నివేదిక ప్రకారం 2020-24లో ఏ దేశం ప్రపంచంలోనే అతిపెద్ద ఆయుధాల దిగుమతిదారుగా అవతరించింది?
   1) ఇండియా 2) చైనా
   3) ఉక్రెయిన్ 4) జపాన్
5. ముఖ్యమంత్రి బాలికా సమృద్ధి యోజన, ముఖ్యమంత్రి కన్యా ఆత్మనిర్భర్ యోజన అనే పథకాన్ని ఏ ప్రభుత్వం ప్రారంభించింది?
   1) మిజోరం 2) త్రిపుర
   3) అసోం 4) సిక్కిం
6. 'సరస్సు కొంగ' ఇటీవల ఏ రాష్ట్రంలో కనిపించింది?
   1) నాగాలాండ్ 2) అసోం
   3) మిజోరం 4) సిక్కిం
7. ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకం 2025ని ఏ మంత్రిత్వ శాఖ ప్రారంభించింది?
   1) కార్పొరేట్ వ్యవహారాల శాఖ
   2) వాణిజ్య, పరిశ్రమల శాఖ
   3) చట్టం, న్యాయ శాఖ 4) హోం శాఖ
8. మయన్మార్ సరిహద్దు సమీపంలో ఏ దేశం శక్తిమంతమైన లార్జ్ ఫేజ్డ్ అర్రే రాడార్‌ని మోహరించింది?
   1) చైనా 2) ఇండియా
   3) థాయ్‌లాండ్ 4) బంగ్లాదేశ్
9. న్యూఢిల్లీలో మెగా మహోత్సవ్ 2025ను ప్రారంభించిన కేంద్రమంత్రి ఎవరు?
   1) ప్రతాప్‌రావు జాదవ్
   2) అమిత్ షా 3) రాజ్‌నాథ్ సింగ్
   4) నితిన్ గడ్కరీ
10. యువ రచయితలకు మార్గదర్శకత్వం చేయడానికి ప్రధానమంత్రి పథకం అయిన 3వ ఎడిషన్ పీఎం యువ 3.0 ప్రవేశపెట్టారు. ఇది ఏ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రారంభించారు?
    1) విద్యా మంత్రిత్వ శాఖ
    2) కార్పొరేట్ వ్యవహారాల శాఖ
    3) ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ
    4) యూత్ వ్యవహారాల శాఖ
11. మొదటి జీ20 ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ వర్కింగ్ గ్రూప్ సమావేశాన్ని ఏ దేశం నిర్వహించింది?
    1) మాల్దీవులు 2) మారిషస్
    3) భూటాన్ 4) దక్షిణాఫ్రికా
12. సుభద్ర యోజన ఏ రాష్ట్రానికి సంబంధించినది?
    1) కేరళ 2) ఒడిశా
    3) ఉత్తరప్రదేశ్ 4) ఏపీ
13. ఏ దేశ అత్యున్నత పురస్కారం 'ది గ్రాండ్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ అండ్ కో ఆఫ్ ది హిందూ మహాసముద్రం'ని ప్రధాని మోదీకి అందజేసింది?
    1) మాల్దీవులు 2) మారిషస్
    3) భూటాన్ 4) రష్యా
14. 14వ ఎడిషన్ ఇండియా-రష్యా నావికా దళ వ్యాయామ ఇంద్ర 2025 ఎక్కడ జరిగింది?
    1) ముంబయి 2) చెన్నై
    3) విశాఖపట్నం 4) కొచ్చి
15. కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన ప్రకారం ప్రస్తుత రేటు కంటే డియర్‌నెస్ అలవెన్స్, డియర్‌నెస్ రిలీఫ్‌లో ఎంత శాతం పెరుగుదల ఉంది?
    1) 2 శాతం 2) 3 శాతం
    3) 5 శాతం 4) 1 శాతం
16. నాగ్ యాంటీ ట్యాంక్ క్షిపణి వ్యవస్థను ఏ సంస్థ అభివృద్ధి చేసింది?
    1) ఇస్రో 2) బెల్
    3) డీఆర్‌డీవో 4) హెచ్ఏఎల్
17. ఖేలో ఇండియా పారా గేమ్స్ రెండో ఎడిషన్ మార్చి 27న ముగిసింది. హర్యానా 34 బంగారు పతకాలతో అగ్రస్థానంలో నిలిచింది. ఈ క్రీడలు ఎక్కడ జరిగాయి?
    1) న్యూఢిల్లీ 2) పంజాబ్
    3) హర్యానా 4) రాజస్థాన్
18. న్యూఢిల్లీలో జరిగిన జాతీయ పర్యావరణ సదస్సు 2025ను ఎవరు ప్రారంభించారు?
    1) ద్రౌపది ముర్ము
    2) రామ్‌నాథ్ కోవింద్
    3) జగదీప్ ధన్‌ఖడ్
    4) రంజిత్ సింగ్
19. మయన్మార్‌లో భూకంప బాధితులకు సాయం చేయడానికి భారత ప్రభుత్వం ప్రారంభించిన ఆపరేషన్ పేరు?
    1) ఆపరేషన్ మైత్రి
    2) ఆపరేషన్ బ్రహ్మ
    3) ఆపరేషన్ అమానత్
    4) ఆపరేషన్ మయన్మార్

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 4 | 2. 3 | 3. 4 | 4. 3 |
| 5. 2 | 6. 2 | 7. 1 | 8. 1 |
| 9. 1 | 10. 1 | 11. 4 | 12. 2 |
| 13. 2 | 14. 2 | 15. 1 | 16. 3 |
| 17. 1 | 18. 1 | 19. 2 | |

సత్యనారాయణ
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్,
హైదరాబాద్
9652578639

